నిరుపేదలకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

రేగొండ, ఆగస్టు 6 : నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో గోరికొత్తపల్లి, రేగొండ మండలాల్లోని 156 మంది లబ్ధిదారులకు రూ.39,31,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం జయశంకర్ సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎస్ఆర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో దవాఖానల్లో చికిత్స పొందిన వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసినట్లు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి సామేల్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ శ్వేత, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జిన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, పున్నం రవి, మ్యాకల భిక్షపతి, మైస భిక్షపతి, కోలెపాక సాంబయ్య పాల్గొన్నారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటుకు కృషి..

కృష్ణకాలనీ : ప్రజా యుద్ధనౌక గద్దర్ వచ్చే వర్ధంతి నాటికి భూపాలపల్లి పట్టణంలో విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లిలో గద్దర్ వర్ధంతి సభ నిర్వాహక సభ్యుడు గాజర్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పీడిత, తాడిత కులాల వైపు నుంచి అనునిత్యం పోరాడిన గద్దరన్నను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. సభ అనంతరం అక్కడే పట్టణంతో పాటు రూరల్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

‘సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి’

మాట్లాడుతున్న అప్పయ్య

ములుగురూరల్, ఆగస్టు 6 : ఆశావర్కర్లు సీపీఆర్ చికిత్సపై అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఆర్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అప్పయ్య మాట్లాడారు. కార్డియాక్ అరెస్టు అయినప్పుడు సీపీఆర్ విధానంలో శ్వాసను పునరుద్ధరించడంపై అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలు, ప్రాధాన్యతను వివరించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆశాడే

వెంకటాపూర్/కన్నాయిగూడెం: ఆశాది నోత్సవం సందర్భంగా వెంకటాపూర్ పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ రిషిత ఆశాడేను నిర్వహించారు. ఆశావర్కర్లకు బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. బాలల పరిరక్షణ అధికారులు జ్యోతి, హరికృష్ణ, వైద్యాధికారి డాక్టర్ భవ్య, పాల్గొన్నారు. కన్నాయిగూడెంలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ప్రజాగాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి

మహదేవపూర్ : నివాళులర్పిస్తున్న నాయకులు

ములుగురూరల్/మహదేవపూర్, ఆగస్టు 6 : ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదం ప్రవీణ్, జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, కళాకారుడు గోల్కొండ బుచ్చన్న, సీనియర్ జర్నలిస్టు రామ్మూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గద్దర్ సేవలను వివరించారు. కార్యక్రమంలో పోరిక శ్యామల్‌నాయక్, గుండెమీది వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు. కాగా, కళాకారులు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై గద్దర్‌కు నివాళిగా ర్యాలీ నిర్వహించారు. గద్దర్ ఆటపాటలతో ఆయన సేవలను ప్రజలకు వివరించారు. మహదేవపూర్ మండలకేంద్రంలో గద్దర్ వర్ధంతిని మంగళవారం ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బీ సురేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కోట రాజబాపు, యాదవ సంఘం నాయకుడు ఐలయ్య, నాయకులు ఆకుల శ్రీధర్, దళిత నాయకులు ధర్మయ్య, జక్కయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి గండ్ర పరామర్శ

గణపురం, ఆగస్టు 6: మండలంలోని చెల్వూర్ గ్రామానికి చెందిన మోతుకూరి ఐలమ్మ మృతిచెందగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్‌రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధుకర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సార్‌కు ఘన నివాళి

- **ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో జయశంకర్ జయంతి వేడుకలు**
- **హాజరైన మంత్రి సీతక్క, కలెక్టర్లు దివాకర, రాహుల్‌శర్మ**

ములుగురూరల్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు 6 : ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మంగళవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క, రెండు జిల్లాల కలెక్టర్లలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్ శర్మ హాజరై సార్ దృఢసంకల్పాన్ని తెలంగాణ ప్రజల ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, భూపాలపల్లి, ములుగు అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీజ, మహేందర్‌జీ, డీపీఆర్వో రఫిక్, డీఏఓ విజయ్‌చంద్ర, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ మహేష్‌బాబు, ఆర్ఐ విజేందర్‌రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరిశ్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, కౌన్సిలర్లు కొత్త హరిబాబు, మేకల రజిత మల్లేశ్, ఆకుదారి మమత, జక్కం రవి కుమార్, బానోత్ రజితా జుమ్ములాల్, ఎడ్ల మౌనిక, మంగళపల్లి తిరుపతి, ధార పూలమ్మ, మాడ కమలా లక్ష్మారెడ్డి, మురళీధర్, నాగుల శిరీష, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేశ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఐలయ్య, బేతోజు వజ్రమణి, టీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, నాయకులు మందల రవీందర్‌రెడ్డి, పోలుసాని లక్ష్మీనరసింహారావు, శ్రీనివాస్, ఈశ్వర్, కరీం, సంపత్, బెడ్డల పోషయ్య, సతీష్ కుమార్ యాదవ్, కుమారస్వామి, సింగ నవేణి చిరంజీవి, శ్రీకాంత్ పటేల్, భాస్కర్ పాల్గొన్నారు. అలాగే సార్ విగ్రహానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్‌శర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరిశ్‌రెడ్డి హాజరయ్యారు. భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో ఎస్పీ కిరణ్‌ఖరే ఆదేశాల మేరకు డీఎస్పీ సంపత్ రావు వేడుకల్లో పాల్గొన్నారు. సీఐ నరేశ్‌కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రత్నం, సీసీ ఫసియొద్దీన్ పాల్గొన్నారు. కాళేశ్వరం లోని హరిత హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ సురేశ్, జీపీ ప్రత్యేకాధికారి ప్రహ్లాద్ ఉన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలో మాజీ ఎంపీపీ బన్సోడ రాణీ బాయి, ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పీవో చిత్రమిశ్రా, డీడీ పోచం, డిప్యూటీ డీఎహెచ్‌వో క్రాంతి కుమార్, మేనేజర్ శ్రీనివాస్, పెసా కో ఆర్డినేటర్ ప్రభాకర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలోని విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పూలమాలు వేశారు. నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, సప్పిడి రానారన్నయ్య, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్ర బాబు, బట్టు రమేశ్, కాళ్ల రామకృష్ణ, గండపెల్లి నర్సయ్య, కొండాయి చిన్ని, బోట రమణయ్య, బాసాని శేఖర్, కుమార్, తిరుపతి, రాంబాబు హాజరయ్యారు. మంగపేట మండలం కమలాపురం పార్టీ కార్యాలయంలో సార్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పప్పు వెంకట్‌రెడ్డి, కూర్చాన్‌అలీ, గాదె శ్రీనివాసాచారి, తుక్కాని శ్రీనివాస్, చీకుర్తి సుధాకర్, యాదవ్, పగడాల వెంకట్‌రెడ్డి, రాజయ్య యాదవ్, భూక్యా రాజేశ్‌నాయక్, గంగుల శ్రీనివాస్, తురక శ్రీనివాస్, ఎస్కే సిరాజ్ పాల్గొన్నారు.

జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

వాజేడు తహసీల్దార్ తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మ పాల్గొన్నారు. భూపాలపల్లి సింగరేణి జీఎం కార్యాలయంలో జీఎం సయ్యద్ అబీబ్ హుస్సేన్, ఎస్‌వోటుజీఎం వెంకటరామిరెడ్డి, డీజీఎం జ్యోతి, ఎన్విరాల్‌మెంట్ అధికారి సురేశ్, ఏఐటీయుసీ బ్రాంచీ సెక్రటరీ రమేశ్, ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు బుచ్చయ్య, ఏరియా అధికార ప్రతినిధి తుకారాం ఉన్నారు. గణపురం మండలం చెల్వూరు కేటీపీపీ సర్వీస్ బిల్డింగ్‌లో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించగా అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజనల్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు,తదితరులు పాల్గొన్నారు. కాటారం మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో, గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి వేర్వేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

భూపాలపల్లిరూరల్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

మంగపేట:కమలాపురంలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

‘జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి’

ములుగురూరల్, ఆగస్టు 6 : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మంగళవారం మంత్రి సీతక్కను ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య మాట్లాడుతూ 15ఏళ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అక్రిడిటేషన్‌లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ క్యాష్‌లెస్ వైద్య సేవలు అందేలా కృషి చేయాలని కోరారు. క్యాంపు ఆఫీసు పక్కన ప్రెస్ క్లబ్ కోసం భూమి పూజ చేసిన స్థలంలో భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కొమురయ్య తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షుడు చుంచు రమేశ్, కోశాధికారి సంగ రంజిత్, ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు పాల్గొన్నారు.

బురద కూపాలుగా రోడ్లు

మంగపేట, ఆగస్టు 6 : మంగపేట-కమలాపురం ప్రధాన రహదారి బురదకూపంగా మారింది. రైతు వేదిక, దొంగలొర్రె సమీప రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుతున్నాయి. అప్పుడప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ ఇసుక లారీల వల్ల మరమ్మతులు చేసిన వారానికే మళ్లీ రోడ్లు దెబ్బతింటున్నాయి. ఈనెల 5న మంత్రి సీతక్క మండల పర్యటన సందర్భంగా భారీ గుంతల్లో మొరం పోశారు. మంగళవారం కురిసిన ముసురుకు ప్రధాన రహదారి మళ్లీ బురదకూపంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. బోరునర్సాపురం-చెరుపల్లి జడ్పీ రోడ్డు కూడా వర్షపు నీరు నిలిచి గుంతలమయంగా మారింది. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

వర్షానికి కూలిన పూరి గుడిసె, చెట్టు

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 6 : మండల పరిధిలోని వీరభద్ర వరం గ్రామానికి చెందిన రాజేశ్ అనే వ్యక్తికి చెందిన పూరి గుడిసె భారీ వర్షానికి సోమవారం రాత్రి కూలినట్లు గ్రామస్తులు తెలిపారు. రాకేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఒక్క సారిగా వర్షానికి ఇల్లు కూలిపోతుండటంతో అప్రమత్తమై కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వచ్చాడు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులతోపాటు నిత్యావసర సరుకులు తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు రాకేశ్ కోరారు. అలాగే, మండలంలోని ఎదిర గుట్టల వద్ద ప్రధాన రహదారిపై భారీ చెట్టు రోడ్డుకు అండగా మంగళవారం కూలిం ది. దీంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వెంకటాపురం మండలానికి రాకపోకలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు జేసీబీ సాయంతో చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

ప్రిన్సిపాల్‌కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం

ములుగురూరల్, ఆగస్టు 6 : ములుగు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన కళాశాలకు ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అనుమతులు రావడంలో కృషి చేసిన ప్రిన్సిపాల్‌ను అభినందిస్తూ సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు కిశోర్‌కుమార్, గౌతమ్, బీఆర్ఎస్ నాయకులు ఆదిరెడ్డి, ఓదేలు ఉన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలి

మాట్లాడుతున్న డీఈవో రాజేందర్

మహదేవపూర్/ కాటారం, ఆగస్టు 6 : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని డీఈవో రాజేందర్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై, ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ‘తొలిమెట్టు’ కార్యక్రమ పురోగతిపై ఉపాధ్యాయులతో చర్చించి దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయులతో కలిసి కాంపైక్స్ సమావేశం నిర్వహించి విద్యాభోధనపై సమీక్షించారు. హెచ్ఎంలు రాజిరెడ్డి, సర తి, రత్న తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు మ డక మధు, ప్రభాకర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు. కాటారం మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సెక్టోరియల్ అధికారి రాజగోపాల్‌తో కలిసి డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలో కూరగాయలు, ఆహార పదార్థాలను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. రికార్డులను, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. ప్రత్యేకాధికారి సునీత ఉన్నారు.

తల్లి పాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి

గణపురం : తల్లిపాల వారోత్సవాల్లో మహిళలు

మహదేవపూర్/ మల్హర్/ గణపురం/ కాటారం, ఆగస్టు 6 : తల్లి పాలతోనే పిల్లల్లో రోగనిరోధక శక్తి వృద్ధి చెందుతుందని మహదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో రాధిక అన్నారు. మంగళవారం మహదేవపూర్, మల్హర్, గణపురం, కాటారం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు నాగరాణి, రమాదేవి, వీణ, టీచర్ సత్యవాణి పాల్గొన్నారు. గణపురం మండలం పాపయ్యపల్లిలో అంగన్‌వాడీ టీచర్ బైరగాని లక్ష్మి, ఆయా జయలక్ష్మి, ఏడ బ్లూటీలు సులోచన, పుష్ప, సునీత, హైమవతి, శ్రీలత, సాహేదాబేగం, బాలింతలు, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

తాడ్వాయి, ఆగస్టు 6 : వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి 163వ జాతీయ రహదారికి ఇరువైపులా ప్రమాదకర మూలమలుపులు, రోడ్డు సక్రమంగా లేని ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. తాడ్వాయి పీఎస్ పరిధిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే, మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన 55మంది విద్యార్థులకు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తన సొంత ఖర్చులతో జనరల్ నాలెడ్జ్ బుక్కులను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. కృషి, పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు.

అథ్లెటిక్స్‌కు ఇద్దరు ఎంపిక

అర్జున్, రాంచరణ్

ఏటూరునాగారం, ఆగస్టు 6 : జాకారం గురుకుల పాఠశాలలో ఈనెల 4న జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో మండల కేంద్రానికి చెందిన ఎం అర్జున్, ఎం రాంచరణ్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ పర్వతాల కుమార స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు చెప్పారు.

ఆగస్టు 15కు ఏర్పాట్లు చేయండి

అధికారులను ఆదేశించిన భూపాలపల్లి కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 6 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆగస్టు 15పై అన్ని శాఖల అధికారులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీపీఆర్వో, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిపై స్టాళ్లను ఏర్పాటు చేయాలని డీఆర్డీవోకు సూచించారు. అంబేద్కర్ క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని ఆర్డీవో, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి. ప్రశంస పత్రాలు అందజేసేందుకు 10వ తేదీ వరకు జాబితాను అందజేయాలని అధికారులకు సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇసుక క్వారీని పరిశీలిస్తున్న తహసీల్దార్ వీరస్వామి

చుంచుపల్లి ఇసుక క్వారీ పరిశీలన

‘నమస్తే’ కథనానికి స్పందన

మంగపేట, ఆగస్టు 6 : మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీని తహసీల్దార్ వీరస్వామి మంగళవారం పరిశీలించారు. ‘రహదారిపై ఇష్టారాజ్యంగా లారీలు’ కథనానికి స్పందించారు. క్వారీ నిర్వాహకులతో మాట్లాడుతూ రోడ్డుపై లారీలు పార్కింగ్ చేయొద్దని సూచించారు. క్వారీ నిర్వహణ సమయం ప్రకారం జరుగాలని, ప్రధాన రహదారిపై తిరిగే వాహనాలు, ప్రయాణుకులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని హెచ్చరించారు. ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐలు శ్రీనివాస్, యేసుపాదం ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కాటారం, ఆగస్టు 6 : పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని కాటారం కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 8 నుంచి 11వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. సీట్ల ఖాళీల వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. 12న నిర్వహించే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ధృవీకరణపత్రాలతో కళాశాలకు రావాలని పేర్కొన్నారు.

‘దళితులపై దాడులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం’

కృష్ణకాలనీ/ గోవిందరావుపేట, ఆగస్టు 6 : రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నదని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, బీఎస్పీ ములుగు జిల్లా ఇన్‌చార్జి పసులాది ముఖేశ్ మండిపడ్డారు. మంగళవారం వారు మాట్లాడుతూ పోలీసులు మహిళ అని చూడకుండా థర్డ్‌డిగ్రీ ప్రయోగించి అతి దారుణంగా కొడితే ప్రభుత్వం కనీసం పట్టించుకోడంలేదన్నారు. దళితుల పక్షపాతి అని చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ఘటన కనబడడంలేదా అని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జడ్పీసీఈవోగా సంపత్‌రావు

డీఆర్డీవోగా అదనపు బాధ్యతలు

ములుగు, ఆగస్టు 6(నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా పరిషత్ సీఈవోగా ఎం సంపత్‌రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల డీఆర్డీవోగా పనిచేస్తున్న సంపత్‌రావును జడ్పీ సీఈవోతోపాటు ములుగు జిల్లా డీఆర్డీవోగా ఫుల్ అడిషనల్ చార్జి బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ నోడల్ అధికారిగా వెంకన్న

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 6 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిగా బీ వెంకన్నను నియమిస్తూ మంగళవారం సాయంత్రం ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ జయప్రదబాయి ఉత్తర్వులు జారీ చేశారు. వెంకన్న ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్నారు.

దళిత బంధు నిధులు ఇవ్వాలని వినతి

వెంకటాపూర్/ కన్నాయిగూడెం/ మహాముత్తారం, ఆగస్టు 6 : దళిత బంధు నిధులు విడుదల చేసి కుటుంబ అభ్యున్నతికి పాటుపడాలని కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎంపీడీవోలు రాజు, వనితను లబ్ధిదారులు కోరారు. మంగళవారం వారిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. రెండో విడుతలో దళిత పథకానికి సంబంధించి పోర్టల్లో నమోదు చేశారని, డబ్బులు అకౌంట్‌లో పడే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో జమ కాలేదన్నారు. వెంటనే స్పందించి డబ్బులు తమ అకౌంట్లలో జమ చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. జనగాం రవి, పత్తిరి దశరథం, ఎర్రబుచ్చల ప్రభుచిత్తం, మోరె రవి, నీలం రవి, ఇటికాల భద